teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 305 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 18 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ’5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## నియోజక వర్గాల పునర్విభజన అంశంపై డిప్యూటీ సీఎం సమావేశం


02

హాజరు కానీ ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

దీనిపై బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు వివరణ



## వరల్డ్ హెరిటేజ్ సెంటర్ తాత్కాలిక జాబితాలో 6 ప్రదేశాలు

కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్

.. వివరాలు 2లో



## మిర్చి రైతులను ఆదుకోవాలి

వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ డిమాండ్

.. వివరాలు 2లో

## భద్రాద్రి రాములోరి కళ్యాణ తలంబ్రాలు

# హోం డెలివరీ

రూ.151తో వివరాల నమోదు


బుకింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ

ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుని కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను హెూం డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది.

02





## అసెంబ్లీలోని ఎల్పీలో కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

రేవంత్ రెడ్డిని నిలదీయడానికి మద్దతు కోరిన కేటీఆర్

బిల్లు చట్టబద్ధతకై చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరిన మల్లన్న

హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బడ్జెట్ సమావేశాలు సోమవారం నాలుగో రోజు కొనసాగింది. ఈ క్రమంలో అసెంబ్లీలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో అసెంబ్లీలోని ఎల్పీలో భేటీ అయ్యారు. కాగా ఈ రోజు అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ రోజు అసెంబ్లీలో బీసీ

మిగతా 2 లో

## బెట్టింగ్ యాప్స్ ఇన్‌ఫ్లుయెన్సర్లపై

# పోలీసులు ఫోకస్

ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరికలు జారీ

తాజాగా పదకొండు మంది సెలబ్రిటీలపై కేసు నమోదు



హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఫోకస్ చేశారు. ప్రధానంగా యూట్యూబర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఐపీఎస్ అధికారి, ప్రస్తుత ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. తాజాగా పదకొండు మంది సెలబ్రిటీలపై పోలీసులు కేసు

మిగతా 2 లో



మోసం చేశామని ప్రభుత్వం అంగీకరించడం

## సిగ్గుచేటు

కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత

హామీలు అమలు చేయబోమని చెప్పకనే చెప్పారని ఆరోపణలు

.. వివరాలు 2లో

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ విమర్శలు

రాజాసింగ్ ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా?

రాష్ట్ర బడ్జెట్ చెప్పమంటే.. ఢిల్లీకి పంపే లెక్కలు చెప్తున్నారు



హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నాడని అన్నాడు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్ కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నాడని వెల్లడించాడు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన

మిగతా 2 లో



## తిరుమలకు వెళ్లే తెలంగాణ ప్రతినిధులకు టీటీడీ శుభవార్త

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో దర్శనం

ఈ మేరకు టీటీడీ నిర్ణయం

తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. శ్రీవారి దర్శనానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. మార్చి 24 నుంచి

మిగతా 2 లో

## ఓయూలో ధర్నాలు, నిరసనలకు నిషేధం


తీవ్రంగా వ్యతిరేకిస్తున్న బీజేపీ పార్టీ

స్పందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఎన్నో ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, నిరసనలకు నిషేధం విధిస్తూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ తాజాగా సర్క్యులర్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ నేత మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్పందించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటనలో

మిగతా 2 లో



## జెండా అజెండాలు పక్కన పెట్టి బీసీ బిల్లుకు సహకరించాలి

అసెంబ్లీలో బీసీ బిల్లుపై చర్చ సందర్భంగా సీ ఎం రేవంత్

హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): జెండా అజెండాలు పక్కన పెట్టి బీసీ బిల్లుకు సహకరించాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అసెంబ్లీలో బీసీ బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి బీసీ కోటాపై పార్టీలకతీతంగా ప్రధాని మోదీని కలుద్దామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలుకు తాను నాయకత్వం వహిస్తానన్నారు

మిగతా 2 లో

## కేటీఆర్ పర్యటనపై కాంగ్రెస్ కౌంటర్

కేటీర్ బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసుకోవాలి

సోషల్ మీడియాలో తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్



హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): కేటీఆర్ ముందుగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేసుకోవాలని, చివరి దశలో ఉన్న ఆయన పార్టీని కాపాడుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ ట్వీట్ చేసింది. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా కేటీఆర్ జిల్లాల పర్యటన చేయనున్నారని బీఆర్ఎస్ పార్టీ

మిగతా 2 లో




## కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి లేక రాస్తా : సీఎం

చర్లపల్లి టర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందాం

హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని చర్లపల్లి టర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామని, అందుకోసం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి

మిగతా 2 లో

# భద్రాద్రి రాములోరి "కల్యాణ" తలంబ్రాలు హోం డెలివరీ








హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుని కల్యాణ తలంబ్రాలను కోరుకున్న భక్తుల ఇళ్లకు చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటిలాగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములోరి కల్యాణ తలంబ్రాలను హోం డెలివరీ చేసే పవిత్ర కార్యానికి సంస్థ శ్రీకారం చుట్టింది. తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు సంస్థ వెబ్‌సైట్ tgsrtclogistics.co.inలో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలి అన్నారు. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం తర్వాత ఈ తలంబ్రాలను భక్తులకు సంస్థ హోం డెలివరీ చేస్తుంది. అయితే, హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ఆవిష్కరించి తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు. భద్రాద్రిలో ఏప్రిల్ 6వ తేదీన అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల దగ్గరకు నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-69440069, 040-69440000ను సంప్రదించాలని సూచించారు.

## అసెంబ్లీలోని ఎల్పీలో కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ



మొదటి పేజీ తరువాయి

బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని నిలదీయడానికి తనకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్సీ మల్లన్న, కేటీఆర్ ను కోరారు. అలాగే బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేధికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీని కోరారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలు ముందు మల్లన్న ఓ వర్గం నేతలపై తీవ్ర స్థాయి వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లగా పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినందుకు మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తిన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను ఏకం చేస్తూ వారి హక్కుల కోసం ఉద్యమం చేస్తున్న సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను ఏకం చేస్తూ వారి హక్కుల కోసం ఉద్యమం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. అలాగే కులగణన నివేదికలను తన యూట్యూబ్ ఛానల్ లైవ్‌లో కాల్చివేశారు. అలాగే బీసీ లందరూ కులగణన పత్రాలను తగలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## బెట్టింగ్ యాప్స్ ఇన్‌ఫ్లుయెన్సర్లపై పోలీసులు ఫోకస్




మొదటి పేజీ తరువాయి

నమోదు చేశారు. ఇందులో విష్ణుప్రియ, సుప్రిత, రీతుచౌదరి, హర్షసాయి, టేస్టీ తేజ, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, అజయ్, కిరణ్ గౌడ్, భయ్యా సన్నీ యాదవ్, సుధీర్ రాజు సహా పలువురు ఉన్నట్లు సమాచారం. వీరంతా పదే పదే బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారని పోలీసులు మండిపడుతున్నారు. దీంతో యువత చెడు దారిన పోయే ప్రమాదం ఉండటంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే అలాంటి వారందరి జాబితాను సిద్ధం చేసి కేసులు నమోదు చేస్తున్నారు. కాగా, ఇటీవలే సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్‌పై సజ్జనార్ ఉద్యమం ప్రారంభించారు. ఇందులో చాలా మంది సెలబ్రిటీలు భాగస్వాములపై యువత చెడు దారిపట్టకుండా మోటివేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. తాను ఎవరిపైనా వ్యక్తిగతంగా పోరాటం చేయడం లేదు. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించి పబ్బం గడుపుకొంటోన్న సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లతో మాత్రమే పోరాడుతున్నాను. వారు లక్షలాది మందిని తప్పుదారి పట్టిస్తున్నారు. జీవితాలను నాశనం చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ఆలస్యం కాకముందే మేల్కొండి. బెట్టింగ్ యాప్స్‌కు వ్యతిరేకంగా నాతో కలిసి పోరాడండి అని సజ్జనార్ పిలుపునిచ్చారు.

## మోసం చేశామని ప్రభుత్వం అంగీకరించడం సిగ్గుచేటు

హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): మహిళలకు మోసం చేశామని స్వయంగా ప్రభుత్వం అంగీకరించడం సిగ్గుచేటని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. మహిళా వ్యతిరేక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని స్పష్టం చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో దురుసుగా మాట్లాడడమే కాకుండా స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయబోమని చెప్పకనే చెప్పారని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తన మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కళ్యాణమస్తు పథకం పేరిట పెండ్లి సందర్భంగా ఆడపిల్లలకు రూ. లక్షతో పాటు తులం బంగారం ఎప్పుటి నుంచి ఇస్తారని, ఇప్పటి వరకు జరిగిన వివాహాలకు కూడా ఇస్తారా లేదా అని శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ ఆ పథకాన్ని అమలు చేసే ఆలోచన లేదని తెలిపారు. దాంతో ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ కాంగ్రెస్ మెనిఫెస్టో చిత్తుకాగితమని తేలిపోయిందని, ప్రజలను, ముఖ్యంగా మహిళలను మోసం చేయడానికే ఇబ్బడి ముబ్బడిగా కాంగ్రెస్ పార్టీ హామీలిచ్చిందని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత తో సమానం అని పదే పదే అంటున్నారని, కానీ అవన్నీ అబద్దాలేనని శాసన మండలి సాక్షిగా బయటపడిందని తెలిపారు. కళ్యాణమస్తు పథకమే కాకుండా మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న హామీ, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్న హామీలు అమలుపై అనుమానాలు నెలకొన్నాయని, ప్రభుత్వ వైఖరి గమనిస్తే మహిళలను చిన్నచూపు చూస్తున్నట్లు కనిపిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు తప్పకుండా బుద్దిచెబుతారని హెచ్చరించారు. మరోవైపు, మిర్చి పంటకు రూ. 25 వేలు కనీస మద్ధతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిర్చి ధరలు పడిపోయి రైతులు ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడానికి నిరసనగా సహచర బీఆర్ఎస్ ఎమ్మెల్సీలతో కలిసి ఎమ్మెల్సీ కవిత శాసన మండలి ఆవరణలో ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎండు మిర్చి దండలను మెడకు వేసుకొని ఎమ్మెల్సీలు వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు.

## ఓయూలో ధర్నాలు, నిరసనలకు నిషేధం

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఉద్యమాల పురిటి గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ, ఆ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని ఎంపీ ఈటల అన్నారు. నిరసన తెలపడం విద్యార్థుల హక్కు అని, దానిని హరించి వేయాలని చూస్తే వారికి పుట్టగతులుండవని పేర్కొన్నారు. ఇలా చేసిన కేసీఆర్‌ను ఇంటికి పరిమితం చేశారు. రేవంత్ రెడ్డి మీకు కూడా అదే గతి పడుతుంది. నిరకుశత్వ పోకడలు పక్కన పెట్టి సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీర్ విమర్శలు



మొదటి పేజీ తరువాయి

కామెంట్స్ ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్ ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా? అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే ఎలా శిక్షిస్తారు.. రేవంత్ చెప్పాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎక్కడెక్కడ గోడలు దూకుతాడో మాకు తెలువదా? సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసు. ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ ఉదయ 5 కే మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా నా దగ్గర ఉన్నాయి. పదేళ్ళు అధికారంలో ఉన్న మాకు ఎవరు ఎంటో అన్నీ తెలుసునని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదు అని అడిగారు. 70 వేల కోట్ల లోటు ఉంది అని సీఎం ఒప్పుకున్నాడు. బడ్జెట్ ముందే ఇలా లీక్ చేస్తారా సంపద సృష్టించే జ్ఞానం లేదు. మెదడు లో గుజ్జు లేదు. ఈ సంవత్సరం మొత్తం నెగటివ్ పాలిటిక్స్ చేశారు. పిచ్చోడి చేతిలో రాయిలా రాష్ట్రం తయారైంది. ఇప్పుడు కోవిడ్ లాంటిది ఏమైనా ఉందా సీఎం అప్రూవర్ గా మారి నేర అంగీకారం చేశారు. ఇప్పుడు ప్రజలు ఆలోచించాలి. కేసీఆర్ మీద ఉన్న కోపంతో పంటలు ఎండబెట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం అవడానికి సీఎం వైఖరినే కారణమని మండిపడ్డారు. కేంద్రం సఖ్యతతో సాధిస్తాను అన్నావ్ ఏమి సాదించావ్ అని సీఎంను ప్రశ్నించారు. 2014 లో ప్రజలు ఆలోచించి కేసీఆర్ ను గెలిపించారు కాబట్టే ఈ పదేళ్లలో పునాదులు గట్టిగా పడింది. ఇంత మంచి పునాది ఉన్నా ఈ కాంగ్రెస్ ఘోరంగా విఫలం అయింది. ముఖ్యమంత్రి గాసిప్స్ మానేసి గవర్నెన్స్ మీద సోయి పెట్టాలని సూచించారు. సీఎం కు ఇప్పుడు భార్య పిల్లలు ఇప్పుడు గుర్తొచ్చారా మాకు లేరా భార్యా పిల్లలు. నాకు వేరే వాళ్ళతో లింక్ పెట్టినప్పుడు ఏమైంది ఈ జ్ఞానం.నా భార్య పిల్లలు ఎంత నొచ్చుకొని ఉంటారు. నేను చెప్పాలంటే చాలా చెప్తా. ఢిల్లీ లో దూకిన గోడలు, సాగర్ సొసైటీ లీలలు అన్ని నాకు తెలుసు. అవసరం వచ్చినప్పుడు బయట పెడతాను అంటూ సీఎం రేవంత్ పై కేసీఆర్ విరుచుకుపడ్డారు.

## జెండా అజెండాలు పక్కన పెట్టి బీసీ బిల్లుకు సహకరించాలి



మొదటి పేజీ తరువాయి

రేవంత్. కిషన్ రెడ్డి,బండి సంజయ్, బీజేపీ నేతలు ప్రధాని అపాయింట్ మెంట్ ఇప్పించాలన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కోటా ఆమోదం పొందేలా పోరాడుదామన్నారు. మనమంతా కలిసి కట్టుగా ఉన్నామని సంకేతం ఇవ్వాలన్నారు రేవంత్. చట్టబద్ధత కోసం బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టామన్నారు రేవంత్. తాము చేసిన కులగణన నూటికి నూరు శాతం కరెక్ట్ అని చెప్పారు. బీసీ జనాభా 56 శాతమని కులగణనలో తేల్చామన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు . రాజకీయంగా కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉన్నారని చెప్పారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు కులగణన చేశామన్నారు రేవంత్. బలహీన వర్గాలకుఅండగా ఉండాలని కామారెడ్డి డిక్లరేషన్ ప్రవేశపెట్టాం. 2024 ఫిబ్రవరి 4న కేబినెట్ లో తీర్మానం చేశాం. 2025 ఫిబ్రవరి 4న కులగణన నివేదిక అసెంబ్లీలో ఆమోదం పొందింది. కాబట్టి ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డేగా జరుపుకుందామన్నారు రేవంత్. కులగణన సర్వేలో ఒకసారి సర్వేలో పాల్గొనని వాళ్లకు రెండోసారి అవకాశం ఇచ్చాం. 3 కోట్ల55లక్షల మందికి పైగా సర్వేలో సంపూర్ణ వివరాలు ఇచ్చారు. 75 వేల మంది డేటా ఎంట్రీ ఆఫీసర్లు పాల్గొన్నారు. వివాదాలకు తావులేకుండా అందరికీ న్యాయం చేస్తాం. బీసీలకు విద్యా,ఉద్యోగాలు, రాజకీయాల్లో న్యాయమే తమ లక్ష్యమని అన్నారు సీఎం రేవంత్.

## కేటీఆర్ పర్యటనపై కాంగ్రెస్ కౌంటర్

మొదటి పేజీ తరువాయి

ట్వీట్ చేసింది. పర్యటనలో భాగంగా కేటీఆర్ నేతలు, కార్యకర్తలతో సమావేశం అవుతారని, దీనికి సంబంధించిన షెడ్యూల్ ని కూడా పోస్ట్ చేసింది. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ స్పందిస్తూ కేటీఆర్ పర్యటనపై కౌంటర్ ఇచ్చింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు అసెంబ్లీలోనూ నిలబడలేని పరిస్థితి వచ్చిందంటే ప్రజలు మిమ్మల్ని ఎలా నమ్మాలి అని ప్రశ్నించింది. అలాగే సిల్వర్ జూబ్లీ కాదు.. ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన పార్టీ చివరి దశకి చేరుకుంటోందని, ముందు మీ పార్టీని కాపాడుకోండి అని సలహా ఇచ్చింది. అంతేగాక తెలంగాణ ప్రజలు మీ పర్యటనలకు కాక, కొత్త ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న పనులకు ఆసక్తి చూపిస్తున్నారని తెలిపింది. ప్రగతి ప్రస్థానం అంటున్నారని, అసలు మీ 10 ఏళ్ల పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయా?, రైతులు అప్పులపాలయ్యారు తప్ప అని విమర్శలు చేసింది. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని కలలు కనడం మానండి. ప్రజలు మీకు గుణపాఠం నేర్పారు, అర్థం చేసుకోండి అని పేర్కొంది. ప్రజా వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వానికి కాదు, మీ 10 ఏళ్ల పాలనకే ఉందని, అందుకే మీ పార్టీని ఓడించేశారని తెలిపింది. మీ ప్రభుత్వం అమలు చేయని హామీల గురించి ఓసారి గుర్తుచేసుకోండి. ఫార్మాసిటీ, ప్రాజెక్టులు, ఉద్యోగ నోటిఫికేషన్ల సంగతేంటి అని నిలదీశింది. ఇంకా ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం ఎందుకని, మీ నియంతృత్వ పాలన కారణంగా ప్రజలు మీతో సంబంధం తెంచుకున్నారని వ్యాఖ్యానించింది. ఇక ఇది పార్టీని బలోపేతం చేసే పర్యటన కాదని, కేటీఆర్ భవిష్యత్తు రాజకీయాలను కాపాడుకునే పర్యటన అని ఎద్దేవా చేసింది. ప్రజల భరోసా మాపైనే అంటున్నారని, మరి 10 ఏళ్లు పాలించిన మిమ్మల్ని ఎందుకు ప్రజలు గద్దె దించారో చెప్పాలని అన్నది. కేసీఆర్ అనే నేత ప్రజల్లోకి రావడానికే భయపడుతున్నాడని, అసెంబ్లీకి వచ్చే ధైర్యం కూడా లేకుండా పోయిందని, ఇంకా సీఎం అయ్యతడు అని పగటి కళలు కనడం మానేయండి అని కాంగ్రెస్ రాసుకొచ్చింది.

## నియోజక వర్గాల పునర్విభజన అంశంపై డిప్యూటీ సీఎం సమావేశం



హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ కమిటీ హాలులో అఖిలపక్ష సమావేశం జరిగిన విషయం తెలిసిందే. కేంద్రప్రభుత్వం తీసుకు వస్తున్న జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన అంశంపై రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు జానారెడ్డి, కే కేశవరావు, సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీలు హాజరయ్యారు. అయితే ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎవరూ హాజరు కాలేదు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు వివరణ ఇచ్చారు. డీలిమిటేషన్ పై కాంగ్రెస్ వైఖరి ఏంటో ఇప్పటిదాకా చెప్పలేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి తమ పార్టీ తరపున డీలిమిటేషన్ పై చెప్పాల్సింది చెప్పామన్నారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో కాంగ్రెస్ నాయకులకే స్పష్టత లేదని విమర్శించారు. దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని మేం ఎప్పట్నుంచో పోరాటం చేస్తున్నామని, స్టాలిన్ కంటే ముందు మేము దీనిపై గొంతెత్తామని కేటీఆర్ తెలిపారు. త్వరలో చెన్నైలో జరగబోయే దక్షిణాది రాష్ట్రాల అన్ని పార్టీల సమావేశానికి తాను హాజరయ్యి మాట్లాడతానని వెల్లడించారు.

## వరల్డ్ హెరిటేజ్ సెంటర్ తాత్కాలిక జాబితాలో 6 ప్రదేశాలు

తెలంగాణ బ్యూరో, మార్చి 17 (తీన్మార్ న్యూస్): యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో మరో 6 ప్రదేశాలు చేరాయి. అందులో తెలంగాణలోని నారాయణపేట జిల్లా ముడుమాల్ నిలువురాళ్లకు చోటు దక్కింది. రాజభవన కోటలు సహా ఆరు ప్రదేశాలను యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సెంటర్ తాత్కాలిక జాబితాలో చేర్చిందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సోమవారం తెలిపారు. ఈ ఏడాది భారత్ చేర్చిన జాబితాలో చత్తీస్‌గఢ్‌లోని కంగేర్ వ్యాలీ నేషనల్ పార్క్, తెలంగాణలోని ముడుమాల్ మెగాలితిక్ మెన్హిర్స్, పలు రాష్ట్రాల్లోని అశోకుడి శాసన స్థలాలు, మౌర్య రూట్స్, పలు రాష్ట్రాల్లోని చౌసత్ యోగిని దేవాలయాలు, ఉత్తర భారతంలోని గుప్తుల దేవాలయాలు, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలోని బుందేలాల రాజభవనాలు, కోటలు ఉన్నాయని మంత్రి షెకావత్ లోక్‌సభలో తెలిపారు.

### లోక్ సభలో అడిగిన ప్రశ్నకు

పూరీ జగన్నాథ రథయాత్రను యునెస్కో అవ్యక్త సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి చొరవ తీసుకోవాలని లోక్ సభలో బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర చేసిన సూచనకు సమాధానమిస్తూ షెకావత్ ఈ విషయాన్ని వెల్లడించారు. కాగా వీటిని మార్చి 7న తాత్కాలిక జాబితాలో చేర్చినట్లు యునెస్కోలోని భారత శాశ్వత ప్రతినిధి బృందం ఎక్స్‌లో తెలిపింది. భవిష్యత్ లో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చేందుకు ఆ ప్రదేశం ప్రపంచ వారసత్వ కేంద్రం తాత్కాలిక జాబితాలో ఉండడం అవసరం. ఈ ప్రదేశాల చేరికతో భారతదేశం మొత్తం 62 ప్రదేశాలను యునెస్కో నామినేషన్ కోసం తాత్కాలిక జాబితాను కలిగి ఉంది. ప్రస్తుతం దేశం నుండి మొత్తం 43 ఆస్తులు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చారు. వాటిలో 35 సాంస్కృతిక, 7 సహజ, ఒకటి మిశ్రమ వర్గం ఆస్తులు ఉన్నాయి. భారతదేశం 2024లో మొదటిసారిగా ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో అసోంలోని అహోం రాజవంశానికి చెందిన మట్టిదిబ్బ-ఖనన వ్యవస్థ అయిన మొయిదమ్స్‌కు యునెస్కో ట్యాగ్ లభించింది.

## మిర్చి రైతులను ఆదుకోవాలి




హైదరాబాద్, మార్చి 17 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శాసనమండలి ఆవరణంలో బీఆర్ఎస్ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసింది. మిర్చి పంటకు వెంటనే రూ. 25,000 గిట్టుబాటు ధర ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్సీలు ఎండు మిర్చిలతో తయారు చేసిన దండలను ధరించి ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత సీజన్ లో 4 లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి సాగైతే, ధర లేక ఈ సీజన్లో 2 లక్షల 40 వేల ఎకరాల విస్తీర్ణం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నాఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి మద్దతు ధర క్వింటాల్ కు రూ.25 వేల గిట్టుబాటు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మిర్చి పంటను సుగంధ ద్రవ్యాల బోర్డు నుంచి ఆహార పంటల జాబితాలో చేర్చాడంతో పాటు రాష్ట్రంలో పండుతున్న మిర్చి పంట విదేశాలకు ఎగుమతి అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తిరుమలకు వెళ్లే తెలంగాణ ప్రతినిధులకు టీటీడీ శుభవార్త

మొదటి పేజీ తరువాయి

ఈ విధానం అమలు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. ఇక ఇందులో భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుంచి సిఫార్సు లేఖలను వారంలో రెండు రోజులు మాత్రమే అనుమతిస్తారు. ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి అవకాశం ఉండనుంది. టీటీడీ తీసుకున్న తాజా నిర్ణయంపై తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ టీటీడీ బోర్డుతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పారు. తమ విజ్ఞప్తికి ప్రభుత్వం వెంటనే స్పందించడం పట్లం హర్షం వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల ఇదే విషయంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి కొండా సురేఖ లేఖ రాసిన విషయం తెలిసిందే.

## కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి లేక రాస్తా : సీఎం

మొదటి పేజీ తరువాయి

లేక రాస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరుపై చర్చలో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. తెలుగు వర్సిటీ పేరు మార్పును రాజకీయం చేయడం తగదని అన్నారు. తెలంగాణ వైతాళికుడు సురవరం పేరు పెట్టడాన్ని కొందరు నాయకులు రాజకీయం చేస్తున్నారని పరోక్షంగా బీజేపీ నేతలను విమర్శించారు. పొట్టి శ్రీరాములు త్యాగాలపై ఎలాంటి చిన్న చూపు లేదని, ఆయన త్యాగాలపై గౌరవంగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు ఆయన పేరు పెట్టుకుందామని అన్నారు. అహ్మదాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరున ఉన్న స్టేడియం పేరును నరేంద్ర మోదీ అనే పేరును మార్చారని, అలాంటి తప్పు తాము చేయమని అన్నారు. పరిపాలనలో భాగంగానే పేర్ల మార్పు అని, తెలంగాణ కోసం పాటుపడిన వారి పేర్లను విద్యా సంస్థలకు పెట్టుకోవడం సహజమని అన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్ పెన్నులు అందజేత



దేవరకద్ర ప్రతినిధి,మార్చి 17(తీన్మార్ న్యూస్) : తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ గత కొంతకాలంగా సామాజిక సేవ కార్యక్రమాల భాగంగా ఎప్పటిలాగే ఈసారి కూడా పదవ తరగతి చదువుతున్నవనపర్తి జిల్లా కొత్త కోట పాలెం గ్రామం లో ప్రభుత్వ పాఠశాల 50 మంది విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ మరియు అధ్యాపకులు గ్రామ యువకులు,పెద్దిరవి,శ్రీశైలం, అంజి,నవీన్,శ్రీను,నవాజ్,శేఖర్, వివేక్,ఎండీ.కైఫ్,రాఘవేంద్ర,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం

హనుమకొండ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులోని జిల్లా ఖజానా కార్యాలయం ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖజానా అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం ఉదయం 9:30 గంటలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని డీటీవో శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ



హనుమకొండ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8ల సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ నిర్వహించారు. సోమవారం హనుమకొండ లోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నూతన, ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్వోల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయడంతో పాటు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ సిరంగి విఠలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి నేహాల్, రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్యామ్ సుందర్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ కి జగదీష్ రెడ్డి క్షమాపణ చెప్పాలి.

### ఏవైసీ సెక్రటరీ గడ్డం శ్రీకాంత్ , ఆత్మకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగేపాగ వంశీ



ఆత్మకూర్ మార్చి 17 తీన్మార్ న్యూస్:- తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అవమానించడం సరైనది కాదని వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మక్తల్ నియోజకవర్గం ఏవైసీ సెక్రటరీ గడ్డం శ్రీకాంత్ ఆత్మకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగేపాగా వంశీ మాట్లాడుతూ తక్షణమే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కి చెప్పాలని ఒక దళిత బిడ్డను అవమానించడం సరైనది కాదని ఈ సందర్భంగా వారు ఖండించారు. కాబట్టి తక్షణమే జగదీశ్వర్ రెడ్డి తమ తప్పుకు స్పీకర్ కి క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. పరిష్కరించబడిన ఫిర్యాదులపై వచ్చే వారం సమగ్ర నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తు.చ. తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అధికారుల హాజరు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బొల్లం అంజన్న అనే దివ్యాంగుడు తనకు ఐదు సంవత్సరాలు నుండి పింఛను వస్తున్నదని ప్రస్తుతం పింఛను రావడం లేదని తిరిగి పింఛను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు. మల్హార్ మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు కుమార్ తాను కూలి పనులకు వెళ్ళగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్ళు దగ్ధమయ్యాయని, ఆస్తి నష్టం జరిగిందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆర్థిక సహాయం అందించాలని చేసిన దరఖాస్తును కలెక్టరేట్ డి సెక్షన్ పర్యవేక్షకునికి ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన భీమవరం శంకరాచారి తాను తెలంగాణ గ్రామీణ బ్యాంకు చెల్పూరు బ్రాంచ్ లో పంట రుణం తీసుకున్నానని, బ్యాంక్. మేనేజర్ తప్పిదం వల్ల అట్టి రుణం మాఫీ కాలేదని, తన కూతురు పంట రుణం తీసుకున్నట్లు నమోదు చేశారని, సరిచేసి తనకు రైతు రుణమాఫీ చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎల్డిఎంకు ఎండార్స్ చేశారు. భూపాలపల్లి మండలం పెరుకపల్లి గ్రామానికి చెందిన మాదం కుమార్ స్వామి నీటి సమస్యతో బాధపడుతున్నారని ఇంటి నిర్మాణం చేపట్టిన తనకు నీటి సౌకర్యం లేక వేరే గ్రామం నుంచి నీళ్లు తేవాల్సిన పరిస్థితి వచ్చిందని కావున తనకు మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కి ఎండార్స్ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు విద్యార్థులు బాగా ప్రిపేర్ కావాలి

- ఆందోళన కు గురి కావద్దు
- టాపర్ గా నిలిచిన విద్యార్థులకు బహుమానం
- ప్రధానోపాధ్యాయులు, టీచర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- పాఠశాల విద్యార్థులతో ముఖాముఖీ
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఈ నెల మార్చ్ 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి పరీక్ష లు జరగనున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ మీటింగ్ ద్వారా ఉ పాధ్యాయులు పరీక్షా సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఏ ఏ అంశాలలో విద్యార్థులను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు ప్రతి విద్యార్థి హాజరయ్యేలాగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. పరీక్షలు అంటే భయం లేకుండా విద్యార్థులు అన్ని పరీక్షలను రాసే విధంగా చూసుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యం పైన కూడా తగిన శ్రద్ధ వహించాలని తగినంత వ్యాయామం, మంచి పోషకాహారం, నిద్ర కూడా తగినంత ఉండేవిధంగా జాగ్రత్త పడాలని సూచించారు. పరీక్షలకు వెళ్లబోయే చివరి వారం రోజులలో కొత్త విషయాలు చదవకుండా చదివిన విషయాలని మళ్ళీ మళ్ళీ పునఃశ్చరణ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పరీక్ష కు హాజరు అయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్ లు, పేరెంట్స్ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతీ మండలం నుండి టాప్ స్కోర్ సాధించిన విద్యార్థి కి అలాగే జిల్లా టాపర్ కు సైకిల్ ను బహుమానంగా ఇస్తామన్నారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రివార్డులు , బహుమానాలు ఉంటాయని తెలియజేశారు. 100 శాతం సాధించిన పాఠశాలలకు కూడా ప్రత్యేక అవార్డులు ప్రకటిస్తామని కలెక్టర్ సూచించారు. ఈ మీటింగ్ లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డి ఈ ఓ రమేష్,ఏసీజీ రవికుమార్,GCDO గౌస్య బేగం తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలను సాధించాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్





ఆత్మకూర్ మార్చి 17 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లాఅమరచింత మండలం కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను , వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని మరియు విద్యార్థిగా ఎదిగే క్రమం లో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడంతో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని, విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అని అన్నారు. మరియు హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు అనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను, విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళి పరిశీలన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని సోమవారం ధర్మకంచలోని గల ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల పనితీరును తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది, మూత్రశాలలు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. సరిపడా ఔషధాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని, ఎలక్ట్రానిక్ గడియారాలు, మొబైల్ ఫోన్ల వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను అధికారులు పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 76 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులతో పాటు పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో స్వీకరించిన దరకాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగినప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మిలతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజలనుండి పలు సమస్యలపై మొత్తం 94 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలనిసంబంధితఅధికారులను ఆదేశించారు. నేటి ప్రజా వాణిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 20, పోలీసు శాఖ 11, వైద్య ఆరోగ్య శాఖ 7, పౌర సరఫరాల శాఖ 7, కలెక్టరేట్ 6, జిడబ్ల్యూఎంసి -6, విద్య శాఖ - 4 ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరకాస్తుదారునికి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులుపాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



ములుగు, మార్చి 17 (తీన్మార్ న్యూస్ ): రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ సూచన మేరకు ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో గ్రామీణాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర మంత్రి సీతక్క సహకారంతో సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది. సీసీ రోడ్ల పనులు ప్రారంభానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని కొబ్బరి కాయ కొట్టి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అర్శం రఘు, పత్తిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు దారవత్ సారయ్య, పత్తిపల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారం రాజేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యదర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోరికా రాజుకుమార్, నాగవత్ ప్రతాప్ గారు,బ్రహ్మచారి, బండి రమేష్, రవివర్మ , మహేందర్, రాజన్న, రాజు ,గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 21వ తేది నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతి రాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం.9:30 నుండి మద్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్దులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును తహశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు. చీఫ్ సూప రింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు చెప్పారు. సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద వహించాలని పరీక్షలు ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలపై కాకుండా క్లోజ్డ్ వాహనాలలో పోలీస్ భద్రత నడుమ తరలించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారు లను ఆదేశించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని. మున్సిపల్, పంచాయతి అధికారు లను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు మొబైల్ సేవల వాహనం ఏర్పాటు చేయాలని వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర ముందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి వ్యర్దాలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. పరీక్షల విధులు నిర్వహించు సిబ్బందికి సైతం కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనింతించాలని తెలిపారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్స్, ఎలట్రానిక్ పరికరాలు అనుమతించడం వల్ల ఫోటోలు తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం ఉండాలని, ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తక్షణమే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా రూట్లు వారిగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని ఆర్టీసీ సిఎంకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, క్రైమ్ డిఎస్పీ నారాయణ, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24-25, రబీ సీజన్లో ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉండాలి

### జిల్లాలో (432) ధాన్యం కొనుగోలు కేంద్రాలు

### జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం

### అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): 24-25, రబీ సీజన్లో ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉండాలనీ, జిల్లాలో (432) ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 1లక్ష 79 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వాత్సల్ టోప్పో అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల సన్నాహక సమావేశం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ రానున్న మాసం నుండి ప్రారంభం కానున్న రబి ధాన్యం కొనుగోళ్ల కు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏజెన్సీలలో ఇప్పటికే కేటాయించిన కేంద్రాల నిర్వహణకు తగిన విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, వేసవి నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసే ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు.

ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలు సమయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిల్ సప్లై, రెవెన్యూ, సహకార శాఖ, ఐకెపి, పోలీస్, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ, రవాణా శాఖ, లు సమన్వయంతో కలిసి పనిచేసే జిల్లా లక్ష్యం ప్రకారం చేరాలన్నారు. రైతులకు ధాన్యంకు సంబంధించి డబ్బులు వెంటవెంటనే జమ అయ్యే విధంగా వారి వివరాలు స్వీకరించాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు కొనుగోలు కేంద్రాల వారికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధ-ుమోహన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, డిఎస్పి తిరుపతిరావు, డి ఎం కృష్ణవేణి, డి హెచ్ ఓ, మారియన్న, డి ఎం ఓ వెంకటేశ్వర్, మెప్మా పిడి విజయ, ఎల్ డి ఎం మూర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి చరణ్, సంబంధిత మార్కెట్ కమిటీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏఐ ద్వారా సులభతర విద్యా బోధన

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### పైలెట్ ప్రాజెక్టు కింద 05 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య ప్రారంభం




ములుగు జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చల్వాయి లో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్. ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. సోమవారం గోవిందరావు పేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.

ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి

### విద్యార్థులు లక్ష్యసాధన కై శ్రమించాలి

### భయం వీడి.. పట్టుదలతో చదవాలి

### మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు

### ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్

ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చనీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పాణిని, డా. శ్రీనివాస్, డా. జయ ప్రద, ఎం ఈ ఓ దివాకర్, ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏ ఎం ఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న బీసీ ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం మద్దతు స్వాగతిస్తున్నాం

### వాడ బలిజ కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి

### అచ్చునూరి కిషన్ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు

### దర్ర దామోదర్ వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



వెంకటాపురం, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో వాడ బలిజ సేవా సంఘం అధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అచ్చునూరి కిషన్ హాజరై మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన లెక్కలను, కులాల వారిగా తెలియపరచి, తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతం అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మొదలు, ఆసిఫాబాద్ జిల్లా వరకు దాదాపు రెండు లక్షల పైచిలుకు జనాభా కలిగిన వాడ బలిజ కులస్తులు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారిని గుర్తించి అందుకోవాలని, ప్రభుత్వంలో వారికి రావాల్సిన వాటాను జనాభా ప్రాతిపదికన కేటాయించాలని, అలాగే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న బీసీ ఉద్యమానికి వాడ బలిజ సేవా సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుదని దర్ర దామోదర్ తెలిపారు. అతి త్వరలో వెంకటాపురం మండల కేంద్రము'లో వాడ బలిజ సేవా సంఘం అధ్వర్యంలో భారీ సభ ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఆహ్వానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగూరి రమణయ్య, గార ఆనంద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్, ముత్తబోయిన ప్రసాద్, బొల్లె రమేష్, విక్రమ్, రజినికాత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో




మహబూబాబాద్ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారితో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సోమవారం మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తనకు వివాహమై ఇద్దరు పిల్లలు నాపై ఆధారపడి ఉన్నారని, తను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మాత్రమే నాకు ఆసరా అని కానీ నా ఇద్దరు పిల్లలతో ఆసరా పెన్షన్ సరిపోక ఇబ్బంది పడుతున్నానని బ్రతుకు దెరువుకు, ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి ఇప్పించగలరని కోరారు. మహబూబాబాద్ పట్టణంలోని 4వ వార్డు గాంధీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య గుమ్మూనురు శివారు లోని 287 సర్వే నందు ఉన్న తన 3 ఎకరాల 6 గుంటల భూమిలో 2 ఎకరాల 6 గుంటల భూమిలో మునిసిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ, గుంతలు తీస్తున్నారని తనకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రయి-ువేటు విద్యాసంస్థలలో బెస్ట్ ఆవేలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం ద్వారా విద్యార్థుల బిల్స్ రావడం లేదని ఇంటికి పంపించారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య దంతాలపల్లి సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండడం వలన దగ్గర్లోని నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అట్టి షాపును తరలించి నివాస ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన (69 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద మిత్రులకు పరిపూర్ణమైన శిక్షణ అందజేయాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి





వరంగల్ జిల్లా, మార్చి 17 (తీన్మార్ న్యూస్): అన్ని రకాల ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించే విధంగా ఆపద మిత్రులకు పరిపూర్ణమైన శిక్షణ అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. సోమవారం హసన్పర్తి లోని టిటిడిసి శిక్షణ కేంద్రంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన ఆపదమిత్ర పథకం ద్వారా ఎంపికైన 120 మంది వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ విపత్తులకు సంబంధించి అవగాహన మరియు విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న వారిని ఏ విధంగా రక్షించాలో శిక్షణ కార్యక్రమంలో ద్వారా నేర్చుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలతోపాటు, మానవ తప్పిదాల కారణంగా జరిగే ప్రమాదాలను ఎదుర్కొనే విధానంపైనా శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి జిల్లా అగ్నిమాపక నియంత్రణ అధికారి సతీష్ జిల్లా ప్రణాళిక అధికారి గోవింద రాజన్, కలెక్టరేట్ అగ్నిమాపక కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధ నీడలు!

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్ధజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యా ను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది. ఆయాదేశాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్నవారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధాన్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభావం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉంటాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగవచ్చని, ఇది కమతంలో పంట దిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్థాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడున్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా-ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహం దక్కడం లేదు. దేశీయంగా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది. ఈ దశలో మన పాలకులు గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సాహకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి. అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలోపేతం కాగలదు. ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు. అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోగలదు.

# కొండగట్టులో ఏటా తాగునీటి ఎద్దడి

## వేసవిలో మరింత తీవ్రం కానున్న సమస్య

**జగిత్యాల, మార్చి17:** కొండపైన తాగునీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. యేటా హనుమాన్ జయంత్యుత్సవాలకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేరులో స్నానాలు చేద్దామంటే మురికి నీరు ఉండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండవ కోనేరును నిర్మించినా నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. శాశ్వత పరిష్కారం కోసం సంతల లొద్ది నుంచి నీటిని కొండపైకి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నా నిధుల లేమితో వెనుకడుగు వేస్తున్నారు. ఎండాకాలంలోనైతే భక్తులు కొండపై కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండాపోతుంది. ఆలయం చుట్టూ షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మూత్రశాలలు, స్నానాల గదులు లేకపోవడంతో ఆరుబయటే మల విసర్జనతో పాటు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎండాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రం అవుతోంది. కొండగట్టు అంజన్న దేవాలయంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఇక్కడికి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. యేటా భక్తులు పెరుగుతున్నా సౌకర్యాలు మెరుగుపడటం లేదు. యేటా లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకపోవడంతో పాటు బస చేసేందుకు కనీస సౌకర్యాలు లేవు. దీక్షాపరులు



నానా అగచాట్లు పడుతుంటారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు ప్రతిపాదనలు పంపినా బుట్ట దాఖలయ్యాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధానంలో మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. కొండపై వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానానికి దాదాపు 500 ఏళ్ల చరిత్ర ఉంది. నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. యేటా ఇక్కడ చైత్ర పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి, పూర్వాభాద్ర నక్షత, వైశాఖ బహుళ దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ రెండు జయంతిలకు కొండగట్టుకు దాదాపు 6 లక్షల మంది దీక్షాపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేస్తారు. చిన్న హనుమాన్ జయంతి ఐదు రోజుల పాటు జరుగుతుండగా, 3.50 లక్షల మంది దీక్షాపరులు కొండపైకి వస్తుంటారు. పెద్ద హనుమాన్ జయంతి మూడు రోజుల పాటు జరుగుతుండగా, 2.50 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు. దీనికి తోడు ప్రతి మంగళవారం, శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. శ్రావణ మాసంలో భక్తుల తాకిడి చెప్పనలవి కాదు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని నాయకులు పేర్కొని ఆరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. యేటా ఈ ఆలయానికి రూ.20 కోట్ల మేరకు ఆదాయం వస్తుందని అంచనా. ఆదాయం కూడా భారీగానే వస్తున్నా సర్కారు మాత్రం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం లేదు. రూ.100 కోట్లతో కొండపైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కొండపైన ప్రధాన సమస్య వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి పూట బస చేసేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కొండగట్టుపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. అధికారులు, నాయకులు హడావిడి చేసి ఆరేడు మాసాలవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. దీంతో కొండగట్టు అంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి వస్తుంది.

# రాజ్‌నాథ్ సింగ్‌తో అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ సమావేశం

**న్యూఢిల్లీ, మార్చి 17 :** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసి గబ్బర్డ్ సోమవారం సమావేశమయ్యిరు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం బలోపేతంపై చర్చించారు. ఒక రక్షణ ఒప్పందపైన కూడా చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. తులసి గబ్బర్డ్‌తో సమావేశమైన విషయాన్ని సామాజిక మాధ్యం 'ఎక్స్'లో రాజ్‌నాథ్ సింగ్ షేర్ చేశారు. రక్షణ, సమాచార షేరింగ్‌తో పాటు, ఇండియా-



యూఎస్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమావేశంలో ఉభయులూ చర్చించినట్టు చెప్పారు. ట్రంప్ రెండో విడత కార్యవర్గంలోని సీనియర్ స్థాయి అధికారి భారత్ పర్యటించడం ఇది మొదటిసారి. రెండున్నర రోజుల పర్యటనలో భాగంగా ఆదివారంనాడు న్యూఢిల్లీకి వచ్చిన ఆమె గ్లోబల్ ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌లూ కూడా పాల్గొన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోబల్‌తోనూ ఆదివారం సాయంత్రం గబ్బర్డ్ సమావేశమయ్యారు. భారత్, అమెరికా మధ్య భద్రతారంగంలో బంధాన్ని బలోపేతం చోసుకోవడంతో ఉభయులూ చర్చించారు. ఇండో-పసిఫిక్, ఖలిస్థానీ ఉగ్రవాదం వంటి అంశాలు కూడా చర్చించినట్టు సమాచారం.

# గ్రీన్ కార్డ్ హోల్డర్లకు వేధింపు

## ఎయిర్‌పోర్టులో నిర్బంధిస్తున్న యూఎస్ అధికారులు

వాషింగ్టన్,మార్చి17(ఆర్ఎన్ఎ): డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారుల కు చుక్కలు చూపిస్తున్నారు.అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగులేస్తున్నారు. అక్రమ వలసదారులను యుద్ధప్రాతిపదికన తరిమేసిన ట్రంప్ ఇప్పుడు సీనియర్ గ్రీన్ కార్డ్ హోల్డర్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గ్రీన్ కార్డు హోల్డర్స్ పై గట్టి నిఘా పెట్టారు. ముఖ్యంగా ఇండియన్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రీన్ కార్డులను అయిర్ పోర్టులో సబ్మిట్ చేసి వెళ్లాలంటూ ఆంక్షలు విధిస్తున్నట్లు సమాచారం. ఎయిర్ పోర్టులో గ్రీన్ కార్డులు సబ్మిట్ చేయకపోతే రాత్రంతా ఎయిర్ పోర్టులోనే నిర్బంధిస్తున్నట్లు సమాచారం.అయితే.. గ్రీన్ కార్డు హోల్డర్స్ ని నిర్బందించే అధికారం ఎయిర్‌పోర్టు అధికారులకు లేదని.. ఈ అంశంపై కోర్టుకెళ్లే హక్కు గ్రీన్ కార్డు హోల్డర్స్ కి ఉందని.. ఇండియన్ ఎంబసీ అధికారులు అంటున్నారు. అమెరికా అధికారుల బెదిరింపులకు భయపడొద్దని.. గ్రీన్ కార్డులు ఎయిర్పోర్టులో సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని అంటున్నారు.

# కోల్‌కతా హైకోర్టుకు వెళ్లవచ్చు

## అత్యాచార బాధితుల తల్లిదండ్రులకు సుప్రీంకోర్టు అనుమతి


**న్యూఢిల్లీ, మార్చి 17:** కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో అత్యాచారం, హత్యకు గురైన బాధితురాలి కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు సీబీఐని ఆదేశించాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. దీనిపై దర్యాప్తు చేయించాలని కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు



పిటిషనర్లకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. సీజేఐ సంజీవ్ ఖన్నా సారథ్యంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఈ దశలో తిరిగి దర్యాప్తు జరపాల్సిందిగా సీబీఐని ఆదేశించలేమని పేర్కొంది. బాధితురాలి కుటుంబ సభ్యుల తరఫున సీనియర్ అడ్వకేట్ కరుణ నుండి హాజరుకాగా, సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. మెడికో హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు జనవరి 20న సీల్దా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. అయితే మరికొందరి పాత్రను నిర్ధారించేందుకు సీబీఐ మరింత లోతైన దర్యాప్తు జరపాలని బాధితురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈమేరకు సీబీఐను ఆదేశించాల్సిందిగా వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే సీబీఐ తరఫు న్యాయవాది వాదన విన్న అనంతరం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించడం సముచితమని సుప్రీం ధర్మాసనం భావించింది. కాగా, హత్యాచార బాధితురాలి న్యాయం జరగాలని కోరుతూ ఈనెల మొదట్లో రెండు ర్యాలీలు కోల్‌కతాలో జరిగాయి. హత్యాచార ఘటన జరిగిన ఏడు నెలలైన సందర్భంగా ఈ ఘటనను ఖండిస్తూ పౌర సమాజాలు ర్యాలీలు చేపట్టారు. మార్చి 1న విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు వాహనం ఢీకొనడంతో జాదవ్‌పూర్ క్యాంపస్ స్టూడెంట్ గాయపడిన ఘటనపై కూడా వీరు నిరసన తెలిపారు. ఆర్జీ కర్ మెడికో హత్యాచార ఘటనలో నిందితులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంజీవ్ రాయ్‌కు జీవితాంతం జైలులోనే ఉండాలని సీల్దా కోర్టు శిక్ష విధించగా, ఈ నేరంలో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ మరో ముగ్గురి ప్రమేయం ఉందని, వారిని కూడా అరెస్టు చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. తొలుత ఈ కేసుపై కోల్‌కతా పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఆ తర్వాత కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు.

# డీకే అరుణ ఇంట్లో చోరీ

## సంచలన విషయాలు చెప్పిన డీసీపీ



**హైదరాబాద్, మార్చి 17:** బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో చోరీ కేసు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం రేపుతోంది. అసలు చోరీకి వచ్చిందెవరు.. దొంగే అయితే అతను ఏం ఎత్తుకెళ్లాడు.. ఏకంగా ఎంపీ ఇంట్లోకే అగంతకుడు దూరడం, చోరీ చేయడంతో సెక్యూరిటీ అంశంపై పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ క్రమంలోనే.. ఈ వ్యవహారానికి సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ కీలక వివరాలు వెల్లడించారు. ఆదివారం తెల్లవారుజామున ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి అగంతకుడు ప్రవేశించాడని.. ఈ కేసులో సైంటిఫిక్ ఎవిడెన్స్ ఉపయోగించి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అయితే, ఇంట్లోకి చొరబడ్డ దొంగ.. ఎలాంటి వస్తువులు దొంగిలించలేదని డీసీపీ తెలిపారు. అసలు అగంతకుడు ఎందుకు వచ్చాడు అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. డీకే అరుణ ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీ పెంచుతామన్నారు. విచారణకు అవసరమైన వివరాలను డీకే అరుణ ఇచ్చారని డీసీపీ తెలిపారు. దర్యాప్తు కొనసాగుతోందని.. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని డీసీపీ విజయ్ కుమార్ చెప్పారు.

### వివరాలు చెప్పేసిన డీకే అరుణ..

అగంతకుడు ఇంట్లోకి చొరబడటంపై డీకే అరుణ పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం డీకే అరుణ నివాసానికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారు. ఆమె ఇంటిని పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అదేవిధంగా ఇంట్లో పని చేసే వర్కర్స్ స్టేట్‌మెంట్ నమోదు చేశారు. ఇక చోరీ వ్యవహారంపై డీకే అరుణ స్పందించారు. జరిగిన మ్యాటర్ అంతా చెప్పేశారు. తమ ఇంట్లోకి ఓ అగంతకుడు ప్రవేశించి అలజడి సృష్టించాడని డీకే అరుణ చెప్పారు. వచ్చిన వ్యక్తి ఇంట్లో ఒక్క వస్తువు కూడా తీసుకుపోలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు కాల్ చేసి మాట్లాడారని ఎంపీ చెప్పారు. సీసీఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని.. ఇంట్లోకి అగంతకుడు వచ్చిన సమయంలో తమ మనమరాలు ఇంట్లోనే ఉందన్నారు. అగంతుకుడుని చూసి గట్టిగా అరిచి ఉంటే, అమ్మాయిపైన ఏదైనా దారుణానికి ఒడిగట్టి ఉంటే ఏంటి పరిస్థితి అనే భయంలో తామున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. డీకే అరుణ. అయితే, ఇంట్లో నుంచి వెళ్లిపోయే ముందు రోడ్ నెంబర్ 45 నుంచి అగంతకుడు నాంపల్లి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఎటు వెళ్లాడనేది ఇంకా క్లారిటీ లేదన్నారు. తనకు ఎవరిపై అనుమానం లేదని.. తమకు ఎవరితోనూ గొడవలు కూడా లేవన్నారు. అగంతకుడు ఎందుకు వచ్చాడనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉందన్నారు.

### పోలీసులు ఏం గుర్తించారంటే..

డీకే అరుణ ఇంట్లో అగంతకుడు చొరబడిన ఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, జూబ్లీహిల్స్ ఏసీపీలు ఎంపీ డీకే అరుణ ఇంటికి చేరుకున్నారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. ఎంపీ ఇంట్లో అగంతకుడు గంటన్నరకు పైగా సంచరించినట్లు పోలీసులు గుర్తించారు. రోడ్ నెంబర్ 45లో ఆటో తీసుకొని నాంపల్లి రైల్వే స్టేషన్ వెళ్లినట్లు గుర్తించారు. ఇంట్లోకి వచ్చిన అగంతకుడు.. కొన్ని సీసీ కెమెరాలను ఆఫ్ చేశాడు. ఇంటి మొత్తాన్ని రెక్కీ నిర్వహించిన తరువాతే ఇంట్లోకి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. అగంతకుడికి, ఇంట్లో పని చేసే పని మనుషులకు ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

**ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు**

**ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం**

**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,మార్చి 17 :** తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారంప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ-జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంఎ÷-లాయిమెంట్ కోసమే రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

## ఉద్యోగాల కల్పనతో పాటు స్వయం ఉపాధి

**రాజీవ్ యువవికాసం మంచి పథకం: సీతక్క**



**హైదరాబాద్,మార్చి 17 :** నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే మరోవైపు స్వయం ఉపాధి కల్పించాలనేది మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. యువ వికాసం పథకం ఉపయోగించుకుని యువత ఉపాధి కల్పించుకోవాలని సూచించారు. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోందని.. వారికి ఉపాధి కల్పించేందుకు ఈ పథకం తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ పాలనలో యువతకు అండగా ఉంటామని పేర్కొన్నారు మంత్రి సీతక్క. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. యువత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటు-ందని హామీ ఇచ్చారు.

రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ అప్లికేషన్ల పక్రియ సోమవారం నుంచి ప్రారంభం అయ్యింది. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ కొనసాగుతుంది. అర్హులను ఎంపిక చేసి, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున (జూన్ 2) లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తారు. ఈ పథకం కింద ఒక్కొక్కరు గరిష్టంగా రూ.3 లక్షల వరకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందవచ్చు. ఈ పథకం కింద దాదాపు 5 లక్షల మందికి రూ.6 వేల కోట్లతో సబ్సిడీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. దీన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అమలు చేయనుంది. ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం తదితర వివరాలు ఆయా కార్పొరేషన్ల వెబ్‌సైట్‌లో ఇప్పటికే వెల్లడించారు.

# బిఆర్ఎస్ నేతల తీరు దారుణం

**సిఎం రేవంత్‌పై అదేపనిగా ఆరోపణలు**

**మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి బలరామ్ నాయక్**

**న్యూఢిల్లీ,మార్చి17 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మీద బీఆర్ఎస్ నేతలు లేని పోని నిందలు వేస్తున్నారని మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ ఆరోపణలు చేశారు. సోమవారంఢిల్లీ వేదికగా బలరామ్ నాయక్ మీడియాతో మాట్లాడారు. మీడియా సోదరులు ప్రజా సేవకులని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టులను ఒక్క మాట కూడా అనలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు బోనస్ ఇచ్చామని గుర్తుచేశారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. రైతులకు బేడీలు వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.అప్పుల పాలైన తెలంగాణను అభివృద్ధి చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ చెప్పారు. ఇచ్చిన అన్ని హామీలను, గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు అందరితో సీఎం రేవంత్‌రెడ్డిని తిట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఇబ్బంది పెట్టే విధంగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని మడిపడ్డారు. తెలంగాణలో అప్పులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. కాస్మోటిక్స్, మెస్ చార్జీలను కూడా రేవంత్ ప్రభుత్వం పెంచిందని కాంగ్రెస్ ఎంపీ బలరామ్ నాయక్ తెలిపారు.రైతులకు బోనసులు కూడా ఇచ్చామని అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాలా పని చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై ఇలాంటి నిందలు వేయడం బీఆర్ఎస్ నేతలకు సరికాదన్నారు. తాము బీఆర్ఎస్ నేతలపై ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదని చెప్పారు. తెలంగాణ కోసం కష్టపడి పనిచేసిన తమపైనే కేసీఆర్ ప్రభుత్వం ఆక్రమ కేసులు పెట్టిందని విమర్శలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారని ఎంపీ బలరామ్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అధ్వానంగా ఎస్సారెస్పీ కాలువలు

**చివరి భూములకు అందని నీరు**

**కరీంనగర్,మార్చి 17 :** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలు అధ్వానంగా మారాయి. కాలువల మరమ్మతులు చేయకపోవడంతో పిచ్చి మొక్కలు నిండి ఉన్నాయి. కొత్త జిల్లాలు ఏర్పాటైన తరువాత టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో సంబంధిత ఎస్సారెస్పీ అధికారుల పర్యవేక్షణలో ఉపాధిహామీ పథకం ద్వారా కాలువలన్నింటిని మరమ్మతులు చేయించారు. దీంతో మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించడంతో ఎస్సారెస్పీ నీరు చివరి ప్రాంతాలకు చేరింది. తరువాత ఈ కాలువల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో మళ్లీ ఈ కాలువలు పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండి పోయింది. అక్కడక్కడ కాలువల్లో సీసీ కూడా పోయింది. దీంతో కాలువ నీరు చివరి ప్రాంతాలకు అందకపోవడంతో రైతులు బావులను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఎస్సారెస్పీ సంబంధిత కాంట్రాక్టర్లు నామమాత్రపు పనులు చేసి చేతులు దులుపుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

# ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ర్యాలీ

**పోలీసుల మోహరింపుపై ఆగ్రహం**



**హైదరాబాద్,మార్చి17 :** ఉస్మానియా యూనివర్సిటీలో అన్ని రకాల ఆందోళనలను నిషేధిస్తూ అధికారులు సర్క్యులర్ విడుదల చేసిన నేపథ్యంలో ఓయూలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతోంది. క్యాంపస్ మొత్తం ఖాకీల అడ్డాగా మారిపోయింది. పరిపాలన భవనం గేటు వద్ద పదుల సంఖ్యలో పోలీసులు, మరోవైపు పదుల సంఖ్యలో ఓయూ సెక్యూరిటీ- సిబ్బందిని మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మెయిన్ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం లా కళాశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఓయూ వీసీ, ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులు అడ్డుకోగా విద్యార్థులు ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య తీవ్ర తోపులాట చోటు-చేసుకుంది. అక్కడ ఉన్న విద్యార్థి నాయకులను అందర్నీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని అంబర్‌పేట,నల్లకుంట పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. వర్సిటీలో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే పని ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. ఉస్మానియా ఉద్యమ స్ఫూర్తి ముఖ్యమంత్రి కి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా కక్షపూరిత రాజకీయ పాలన మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఓయూ విద్యార్థులను వాడుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఉస్మానియా విద్యార్థులతో బస్సు యాత్ర చేయించింది అప్పుడే మర్చిపోయారా అని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టు-కొని నిర్బంధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి-కై-నా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల రాజ్యాంగ హక్కులను అణిచివేసేందుకు నియంతృత్వ మార్గాలను ఎంచుకున్న ఓయూ వైస్ ఛాన్సలర్ చర్యలను తీవ్రంగా ఖండించారు. వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ తీరు నియంతృత్వ పోకడలతో ఉన్నదని మండిపడ్డారు. యూనివర్సిటీ-లలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు.

దేశంలో, రాష్ట్రంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో అన్యాయం జరిగితే ఓయూ విద్యార్థులు స్పందిస్తారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం మొదలు అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని గుర్తు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీ చేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఓయూ అభివృద్ధికి, ఓయుకు నిధులు కోసం ఓయూ విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు ఉద్యమించడం సాధారణమేనని చెప్పారు. కానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాత్రం విద్యార్థుల సంక్షేమం గాలికొదిలి, యూనివర్సిటీ- అస్తిత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులపై చెత్త నిర్ణయాలు రుద్దాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వర్సిటీ-లో అకడమిక్ వాతావరణ కాపాడటం అంటే విద్యార్థులకు అవసరమైన టీ-చర్ పోస్టుల భర్తీ గురించి మాట్లాడటమని అభిప్రాయపడ్డారు. కానీ అధికారులకు విద్యాసదుపాయాలు, వసతులు మెరుగు పరచడం అనే కనీస అవగాహన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల వీసీ పాలనలో ఆయన విద్యార్థులతో, విద్యార్థి సంఘాల నాయకులతో ఒక్క సమస్య మీద కూడా చర్చించలేదని గుర్తు చేశారు. దివ్యాంగ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తే, వారిని అమానుషంగా అరెస్టు చేయించి, కేసులు నమోదు చేశారని వాపోయారు. ఓయూ వైస్ ఛాన్స్లర్ అంటే విద్యార్థులు, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు అందుబాటులో ఉండాలి అనే సోయి మరిచి, తానొక కార్పొరేట్ కంపెనీ సీఈవోగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఓయూ అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు కేటాయించి, విశ్వ విద్యాలయాల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు కోరుతుంటే దానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వైస్ ఛాన్స్లర్ల ద్వారా ఇటు-వంటి అణిచివేత చర్యలకు దిగుతుందా అనే సందేహాలు విద్యార్థులలో కలుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలు ఈ అంశంపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ విధానమైతే ఓయూ విద్యార్థులు ఆగ్రహానికి గురి కావల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ముంబై నటి జత్వానికి మహిళా ఐక్యవేదిక మద్దతు

**వేధింపుల కేసు త్వరగా తేల్చాలని డిమాండ్**

**విజయవాడ,మార్చి17 :** ముంబై నటి కాదంబరి జత్వానీకి మహిళా ఐక్య వేదిక మద్దతుగా నిలిచింది. జత్వానీపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని, మహిళలపై వేధింపుల కేసులు త్వరితంగా పరిష్కరించాలని మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నటి జత్వానీ మాట్లాడుతూ... తన మీద పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మినిస్టర్ వంగలపూడి అనిత తనకు న్యాయం చేయాలన్నారు. 'నేను, నా కుటు-ంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు-న్నాం. నా కుటు-ంబం ఎన్నో వేధింపులకు గురైంది. నా మీద ఎన్నో అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారు.. వాటన్నింటినీ వెంటనే తీసివేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను' అని అన్నారు. ఇంత వరకు ఫోరెన్సిక్ రిపోర్టు రాలేదన్నారు. తన కేసును సీఐడీకి షిఫ్ట్ చేసిన తర్వాత ఇంత వరకు నిందితుల మీద ఎటు-వంటి యాక్షన్ తీసుకోలేదని తెలిపారు. కుక్కల విద్యాసాగర్ బెయిలు మీద బయటకు వచ్చి యెదేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. కుక్కల విద్యాసాగర్, జిందాల్ ఢిల్లీ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ పెట్టి తనను వేధిస్తున్నారని తెలిపారు. విద్యాసాగర్ వెనక జిందాల్ ఉండి నడిపిస్తున్నారని నటి జత్వానీ వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జత్వానీ కేసు గాలికి వదిలేశారని సుంకర పద్మశ్రీ, ఐద్వా రమా దేవి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను అసభ్య పదాజాలంతో దూషించారని వెంటనే యాక్షన్ తీసుకున్నారని.. మహిళలపై జరిగే అగాయిత్యాల కేసులపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి న్యాయం చేస్తానని, వేలాది మంది మహిళలు వైసీపీ ప్రభుత్వ పాలనలో అదృశ్యమయ్యారని ఆరోపించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు. జత్వానీపై పెట్టిన అక్రమ కేసులన్నీ ప్రభుత్వం వెంటనే తొలగించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. కాగా.. గత ప్రభుత్వ హయాంలో నటి జత్వానీ చిత్రహింసలకు గురైన విషయం తెలిసిందే. ఓ పారిశ్రామికవేత్తపై జత్వానీ పెట్టిన కేసును వెనక్కి తీసుకునేందుకు నటిపై ఇబ్రహింపట్నంలో కేసు నమోదు అయ్యింది. దీంతో ముంబై వెళ్లిన ఏపీ పోలీసులు జత్వానీతో పాటు- ఆమె తల్లిదండ్రులను కూడా అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకువచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై నటి ఫిర్యాదు చేయగా.. సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అలాగే ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులు కూడా సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. అయితే ఎన్నోసార్లు విద్యాసాగర్ బెయిల్ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించగా.. ఎట్టకేలకు అతడికి బెయిల్ మంజూరు అయ్యింది. మరోవైపు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం..సీఐడీకి కేసును అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. సీఐడీ విచారణ ప్రారంభించగా.. జత్వానీతో పాటు- ఆమె తల్లిదండ్రుల స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేసుకున్నారు.

## హిందూ ఆలయాల నియంత్రణ ఎవరిది?

**లోక్‌సభలో జనసేన ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**

**న్యూఢిల్లీ,మార్చి 17 :** హిందూ ఆలయాలపై ప్రభుత్వాల నియంత్రణ గురించి లోక్‌సభలో కాకినాడ జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చర్చించారు. హిందూ ఆలయాలు రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణలో, ఇతర మతాల ప్రార్థనా స్థలాలు స్వతంత్రంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న హిందూ ఆలయాల నుంచి వచ్చిన ఆదాయం ఎంత అని నిలదీశారు. ఆలయాల నుంచి వచ్చిన నిధులను ఇతర అవసరాల కోసం ఖర్చు చేశారా అని అడిగారు. ఆలయాలకు స్వతంత్రత కోరుతూ మత సంస్థల నుంచి డిమాండ్లు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ విషయంపై కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఆలయాలతో సహా 3,698 చారిత్రక కట్టడాలు, పురాతన నిర్మాణాలను జాతీయ ప్రాముఖ్యత కలిగిన వాటిగా వర్గీకరించామని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఆర్కియాలాజికల్ సైట్స్ అండ్ రిమెయిన్స్ యాక్ట్ 1958 ప్రకారం వాటిని పరిరక్షిస్తున్నామని చెప్పారు. వాటిలో ఆలయాలతో సహా 143 చారిత్రక ప్రదేశాల్లో టికెట్ల ద్వారా ఆర్కియాలిజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆదాయాన్ని గడిస్తోందని అన్నారు. వాటి ద్వారా 2023-24లో రూ. 317.92 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ నిధులను భారత పురావస్తు శాఖ (ఆ÷ూఒ) పురాతన కట్టడాల పరిరక్షణకు తప్ప దారి మళ్లించదని స్పష్టం చేశారు. ఆ÷ూఒ పరిధిలో ఉన్న ఆలయాలకు స్వతంత్రత కల్పించాలని డిమాండ్ ఏదీ తమ దృష్టికి రాలేదని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

## టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

**మెదక్,మార్చి 17 :** పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది. 19 నుంచి ఏప్రిల్ 6 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా విద్యాశాధికారితెలిపారు. పది పరీక్షలను పకడ్బందీగా

నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశాం. ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్నిఏర్పాట్లు పూర్తిచేశాం. విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులు కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలి. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఏ ఒక్కరు కేంద్రంలో ప్రాంగణంలో కానీ.. గోడ దూకడం కానీ చేయొద్దని ఆదేశాలు జారీచేశారు. పరీక్షల సమయంలో పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసేయాలని సూచించారు. కరోనా నేపథ్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. మాస్కులు వేసుకున్నా పరీక్షలకు అనుమతించనున్నారు. ఇప్పటికే ప్రశ్నాపత్రాలు ఆయా మండలాల పోలీస్‌స్టేషన్లకు చేరుకున్నాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పరీక్షలు జరుగనున్నాయి.అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి వసతి కల్పించారు. వార్షిక పరీక్షల సమయంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు ఉన్నతాధికారులు ముందస్తుగా సమిక్ష సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశర చేశారు. విద్యార్థుల హాల్‌టికెట్స్ ఇప్పటికే ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.


## ఓయూ కోర్సుల వన్‌టైమ్ ఛాన్స్ పరీక్షలు ఖారారు

**హైదరాబాద్,మార్చి17 :** ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని పీజీ కోర్సుల వన్ టైం ఛాన్స్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ వన్-టైం ఛాన్స్ బ్యాక్ లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు- ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీ- పరిధిలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు- ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆగస్టులో జరిగిన ఐదేళ్ల ఇంటిగ్రే-టె-డ్ ఎంబీఏ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాక్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు- చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.

# ఎడాపెడా విద్యుత్ కోతలు..

**ఆందోళనలో అన్నదాతలు**

**కామారెడ్డి, మార్చి17 :** చిన్నపాటి మరమత్తులకే గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకొస్తున్నప్పటికీ జిల్లాలో మాత్రం విద్యుత్‌శాఖ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే వాదన అన్నదాతల నుంచి వినిపిస్తుంది. ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుందనే భరోసాతో ఈ యాసంగి లో జిల్లాలో 2 లక్షల ఎకరాల వరకు రైతులు పంటలను సాగు చేశారు. విద్యుత్ కోతలను విధిస్తుండ డంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయరంగానికే కాకుండా గృహ అవసరా లకుసైతం నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ జిల్లా విద్యుత్‌శాఖ మాత్రం ఆ స్థాయి విద్యుత్‌ను సరఫరా చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో విచ్చలవిడిగా అప్రకటిత కరెంట్ కోతలను సంబంధిత శాఖధికారులు విధిస్తూ అన్ని వర్గాల ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వ్యవ సాయరంగానికి సైతం విద్యుత్ కోతలు తప్ప డం లేదని రైతులు మండిపడుతున్నారు. వి ద్యుత్‌శాఖలో అధికారులు, సిబ్బంది మధ్య స మన్వయలోపం, మరమతుల్లో టెక్నికల్ అవ గాహన లేకపోవడమే కారణమని ఆ శాఖలో ని కొందరు చెప్పుకురావడం గమనార్హం. ఏ కంగా అధికారుల, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంల్లోనూ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్న సంబంధిత శాఖధికా రుల్లో మాత్రం చలనం లేదంటు మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడుతున్నప్పటికీ ఆ శాఖ అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. జిల్లాలో రోజువారీగా విద్యుత్ వినియోగం ప్రస్తుతం గరిష్టంగా 5న్నర మిలియన్ల యూనిట్లుగా ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వినియోగం పెరుగు తుందని, విద్యుత్ వినియోగం పెరగడంతో సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ అధికంగా పడటంతో మరమతులు అవుతున్నాయి. ఇదే కారణంగా



భావిస్తూ విద్యుత్‌శాఖ అ ధికారులు మరమతుల పేరిట సంబంధిత ఏరియానే కాకుండా ఆ ప్రాంతం మొత్తం ఇష్టానుసరంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. వేసవి, వర్షకాలం వచ్చాయంటే చాలు విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ ఇష్టారాజ్యంగా విధిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. కామారెడ్డి పట్టణంలో అధికారులు సమయం, సందర్భం లేకుండా పవర్‌ను కట్ చేయడంపై పట్టణ వాసులు ఇబ్బందులు పడుతుండటంతో తీవ్రంగా మండిపడుతున్నారు. జిల్లాలో ఎక్కడైనా మరమతులు చేయాలన్నా, విద్యుత్ కోత్తలైన్ వేయాలన్నా, టాన్స్ ఫార్మర్లు బిగించాలన్నా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసే ముందురోజు ప్రకటనలు చేయాల్సి ఉంటుంది. కానీ జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం ఎలాంటి ముందస్తు ప్రకటనలు చేయ కుండానే ఇష్టానుసారంగా విద్యుత్ కోతలను విధిస్తుండడంపై అన్ని వర్గాల ప్రజలు మండిపడుతున్నారు.

# ఆరో టైటిల్ కోసం సిద్ధమౌతున్న చెన్నై

## పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో జట్టు.. బౌలింగ్ విభాగంలోనూ బలంగా చెన్నై



ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి అన్ని జట్లు సమూల మార్పులతో బరిలో దిగుతున్నాయి. చాలా జట్లకు సారథులు కూడా మారిపోయారు. గత సీజన్‌లో గ్రూప్ దశకే పరిమితమైన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అదరగొట్టేందుకు ప్లేయింగ్ 11 సిద్ధం చేస్తోంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు సార్లు టైటిల్ సాధించిన సీఎస్కే ఆరవ టైటిల్ కోసం అన్ని అస్త్రాల్ని సిద్ధం చేస్తోంది. ఈసారి సీఎస్కే జట్టులో సామ్ కుర్రాన్, డెవాన్ కాన్వే, రవిచంద్రన్ అశ్విన్, మహీంద్ర సింగ్ ధోని, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే టీమ్ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో పతిరానా, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్ వంటి ఆటగాళ్లతో బలంగా ఉంది. ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ -డెవాన్ కాన్వే ప్రారంభించవచ్చని తెలుస్తోంది. లేదా డెవాన్ కాన్వే-రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా దిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్ మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంటుంది. ఆల్ రౌండర్ కోటాలో శివమ్ దూబే, సామ్ కుర్రాన్, రవీంద్ర జజేజాలకు తిరుగులేదని చెప్పవచ్చు.

ఇక పేసర్లుగా మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ ఉంటే స్పిన్నర్‌గా అశ్విన్ కీలకం కానున్నాడు. మహీంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ కాకపోయినా అంతా అతని కనుసన్నల్లోనే నడవనుంది. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా లేదా రాహుల్ త్రిపాఠి లేదా విజయ్ శంకర్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని, రవిచంద్రన్ అశ్విన్, సామ్ కుర్రాన్, మతీషా పతిరానా, అన్షుల్

బెంచ్‌కు పరిమితమయ్యే ఆటగాళ్లలో ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, షేక్ రషీద్, ముకేష్ చౌదరి, గుర్నప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, కమలేష్ నాగర్కోటి, రామకృష్ణ ఘోష్, శ్రేయస్ గోపాల్, వంశ్ బేడి, ఆండ్రీ సిద్ధార్థ్, జామీ ఓవర్టన్ ఉండవచ్చు.

## నేను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ బుమ్రా

### మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమం బుమ్రాపై విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. జస్ప్రీత్ బుమ్రా వరల్డ్ బెస్ట్ బౌలర్ అని కొనియాడాడు. క్రికెట్ కెరీర్‌లోనే తాను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా అని తెలిపాడు. అతన్ని ఎదుర్కోవడం సరదాగా ఉంటుందని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ కోహ్లీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రా. మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమ బౌలర్. ఐపీఎల్‌లో అతను కొన్నిసార్లు నన్ను ఔట్ చేశాడు. మరికొన్నిసార్లు నేను అతనిపై పే చేయి సాధించాను. అతన్ని నేను ఎదుర్కొన్న ప్రతీసారి చాలా సరదాగా ఉంటుంది. ఎందుకంటే నెట్స్‌లో కూడా మేం మ్యాచ్ ఆడుతున్నట్లే తలపడుతాం. ఐపీఎల్ తరహా ఇంటెన్సిటీని చూపిస్తాం. అతనికి నన్ను ఎలా ఔట్ చేయాలో తెలుసు. నేను ఔటవ్వకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. అతని బౌలింగ్‌ను నేను బాగా ఆస్వాదిస్తాను. అలాగే కఠినంగా భావిస్తాను.'అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌లో జస్ప్రీత్ బుమ్రాను విరాట్ కోహ్లీ 16 సార్లు ఎదుర్కొని ఐదు సార్లు ఔట్ చేశాడు. కోహ్లీ మాత్రం 147.36 స్ట్రైక్ రేట్‌తో 140 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌కు మార్చి 22న తెరలేవనుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు బుమ్రా దూరం కానున్నాడు. ప్రస్తుతం అతను వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌పై క్లీన్ ఛీట్ ఇవ్వలేదు. దాంతోనే బుమ్రా ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఏప్రిల్‌లో ముంబై ఇండియన్స్‌తో బుమ్రా కలవనున్నాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆఖరి టెస్ట్‌లో బుమ్రా వెన్ను గాయానికి గురైన విషయం తెలిసిందే.

## ఛాంపియన్స్ ట్రోఫీతో పాక్‌కు తీవ్ర నష్టం

### దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయిన బోర్డు



2025 ఛాంపియన్స్ ట్రోఫీ వల్ల పాకిస్థాన్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన పాక్? ఆర్థికంగా భారీగా నష్టపోయినట్లు తెలుస్తోంది. టోర్నమెంట్ నిర్వాహణతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దాదాపు రూ. 740 కోట్లు నష్టపోయినట్లు కథనాలు వస్తున్నాయి. దీంతో నష్టాన్ని పూడ్చుకోవడానికి బోర్డు సతమతమవుతోంది. ఆటగాళ్ల ఫీజులు తగ్గించే ఆలోచన చేస్తున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. దాదాపు 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్? ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పాకిస్థాన్ స్టేడియాల రెనొవేషన్ పనులపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే 58 మిలియన్ డాలర్లను రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల ఆధునీకరణ పనుల కోసం వెచ్చించింది. ఇక ఈవెంట్ సన్నాహాల కోసం మరో 40 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. అంటే దాదాపు 98 మిలియన్ డాలర్ల ఖర్చు అయ్యింది! అయితే హోస్టింగ్ ఫీజు కింద పీసీబీకి 6 మిలియన్ డాలర్లే అందినట్లు తెలుస్తోంది. మరోవైపు టికెట్ విక్రయాలు, స్పాన్సర్?షిప్?లు కూడా అంతంత మాత్రంగానే వచ్చాయి. దీంతో పీసీబీకి దాదాపు 85 మిలియన్ డాలర్లు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఇది పీసీబీకి కోలుకోలేని దెబ్బ అనే చెప్పుకోవాలి. పీసీబీ ఇంతటి భారీ నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే ఆటగాళ్ల ఫీజుల్లో కోత విధించాలని డిసైడ్ అయ్యిందట. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజును రూ.40 వేల నుంచి రూ.10 వేలకు పీసీబీ ఎలాంటి అధికారిక సమాచారం లేకుండా తగ్గించినట్లు అక్కడి మీడియా పేర్కొంది. అలాగే ఆటగాళ్లకు 5 స్టార్ హోటల్ వసతులను కూడా తగ్గించి, ఎకానమీ హోటళ్లతో సర్దుకోవాలని బోర్డు సూచించినట్లు సమాచారం.దాదాపు 29ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నమెంట్?కు ఆతిథ్య హక్కులు దక్కించుకుంటే స్వదేశంలో పాక్ ఆడింది ఒక్క మ్యాచ్ మాత్రమే. అందులోనూ పాకిస్థాన్ ఓడింది. హైబ్రిడ్ మోడల్? వల్ల భారత్?తో మ్యాచ్? దుబాయ్?లో ఆడగా, బంగ్లాదేశ్?తో జరగాల్సిన మూడో మ్యాచ్? వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఒక్క విజయం సాధించకుండానే పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ

### పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనీ అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీని తొలిసారి కలిసినప్పుడు తనను గుర్తుపట్టాడని తెలిపాడు. 'ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ. ఆయనో దిగ్గజం. ధోనీని నేను తొలిసారి కలిసినప్పుడు ఆయన నన్ను గుర్తు పట్టారు. అది నాకు చాలా పెద్ద విషయం. ఎందుకంటే ధోనీలాంటి దిగ్గజ ఆటగాడికి మన పేరు తెలియడం కంటే మించిన గొప్ప విషయం ఏం ఉంటుంది. ఆయన నాకు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.' అని శశాంక్ సింగ్ తెలిపాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు ఇష్టమని, అతని సారథ్యంలో ఆడటం తన కలని చెప్పాడు. 'ప్రతీ ఒక్కరు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి సానుకూలంగా చెప్తారు. అతను ఆటగాళ్లకు అండగా ఉంటాడు. వారికి చాలా అవకాశాలు ఇస్తాడు. అతను చాలా తెలివైన కెప్టెన్. అతని ఫీల్డ్ సెటప్ చాలా ఫన్నీగా ఉంటుంది. నేను ఎవరి కెప్టెన్సీలోనైనా ఆడాలనుకుంటే అది రోహిత్ శర్మనే. అతను బోంబేకు చెందినవాడు. ఇప్పటికే అతనితో కలిసి ఒకసారి బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. అప్పుడు ఆయన కెప్టెన్ కాదు. అతని సారథ్యంలో ఆడాలని ఉంది. అదే నా కోరిక'అని శశాంక్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శశాంక్ సింగ్ పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లలో శశాంక్ సింగ్ సంచలన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. దాంతో అతన్ని పంజాబ్ కింగ్స్ రూ. 5 కోట్లకు తీసుకుంది.

## క్లాసెన్, నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు

### ఇద్దరు భారీ సిక్స్ లు బాదుతారు.. స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

గత కొన్ని రోజులుగా వార్తల్లో తెగ చర్చనీయాంశమవుతోన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. రీసెంట్‌గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో కొత్త గర్ల్ ఫ్రెండ్‌తో (రూమర్) కలిసి మైదానంలో సందడి చేసిన అతడు.. తాజాగా ఐపీఎల్ 2025 సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ క్రమంలోనే తాజాగా.. తనకు సవాల్ విసిరే బ్యాటర్లు ఎవరో పేర్లు తెలిపాడు. వారిలో కోహ్లీ, రోహిత్ లేకపోవడం గమనార్హం.చాహల్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరఫున ఐపీఎల్ 2025 బరిలోకి దిగబోతున్నాడు. రూ.18 కోట్లు పెట్టి మరీ అతడని పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చాహల్.. సన్ రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు అని చెప్పాడు. వారు భారీ సిక్స్ లు బాదుతారని పేర్కొన్నాడు."నాకు టఫెస్ట్ బ్యాటర్లు ఇద్దరు. ఒకరు హెన్రిచ్ క్లెసెన్. ఇంకొకడు నికోలస్ పూరన్. వాళ్లకు చాలా శక్తి ఉంది. బంతులను బలంగా బాదుతారు. ఎడ్జెస్ లోనూ సిక్స్ లు బాదుతారు. వాళ్లకు బౌలింగ్ వేయడం సవాల్ గా ఉంటుంది. అలానే వాళ్లపై నేను కూడా సిక్స్ లు బాదాను. బానే రాణించాను. అయితే నేను బౌలింగ్ చేసేటప్పుడు ప్రత్యర్థి ఫేమ్ చూడను. స్టార్ బ్యాటర్లా లేదా చిన్న బ్యాటర్లా అనేది చూడను. ఎందుకంటే వాళ్ల ఫేమ్ చూస్తే మనపై ఒత్తిడి పెరుగుతుంది. నా దగ్గర బంతి ఉంది, వాళ్ల దగ్గర బ్యాట్ ఉంది అంతే. నేను యుద్ధంలో గెలవాలి అంతే. నేను 6.5 అడుగుల ఎత్తు ఉండకపోవచ్చు. వెడల్పైన ఛాతీ లేకపోవచ్చు. నా మెదడే నా బలం. నేను దానిపైనే మాత్రం ఫోకస్ చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. అలానే ఈ ఐపీఎల్ కొత్త సీజన్‌లో కొత్త అవతారం ఎత్తేందుకు తాను సిద్ధమంటూ చాహల్ ఇటీవలే ఓ వీడియోలో చెప్పాడు. అవకాశం ఇస్తే ఓపెనర్ గా రాణిస్తానని అన్నాడు.

## భారీ అంచనాలతో బరిలోకి ఎస్ఆర్‌హెచ్

### షమి, జంపాతో మరింత పటిష్టంగా జట్టు బ్యాటింగ్ లైనప్ పై భారీ అంచనాలు





ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. దాదాపు రెండు నెలలు సాగే ఈ మెగా టోర్నీలో సమూల మార్పులతో 10 ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. మెగా వేలం జరగడంతో ఈసారి అన్ని జట్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఆల్ టైమ్ హయ్యెస్ట్ ధరకు క్రీడాకారులు అమ్ముడుపోయారు. ఐపీఎఎల్ 2024 సీజన్ 17లో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అలియాస్ ఆరెంజ్ ఆర్మీ..కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చేతులెత్తేసింది. టైటిల్ అవకాశాన్ని కోల్పోయింది. రన్నరప్‌గా నిలిచినా అందరి దృష్టినీ ఆకర్షించింది. ఎందుకంటే ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్లను నమోదు చేసింది. ఈసారి ఎలాగైనా టైటిల్ దక్కించుకునేందుకు భారీ మార్పులు చేర్పులతో బరిలో దిగుతోంది. కెప్టెన్ పాట్ కమిన్స్, నితీష్ కుమార్ రెడ్డిలు కూడా జట్టులో చేరడంతో ఎస్ఆర్‌హెచ్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మరింత బలం చేకూరింది. ఎందుకంటే ఈ ఇద్దరూ గాయాల కారణంగా ఎప్పుడు జట్టులో చేరతారో అనే అనుమానం ఉండింది. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడిన నితీష్ కుమార్ రెడ్డి మధ్యలోనే తప్పుకున్నాడు. ఐపీఎల్ 2025లో కొన్ని మ్యాచ్‌లకు దూరం అవుతాడని జట్టు యాజమాన్యం తొలుత ప్రకటించింది. అయితే అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్టు, బీసీసీఐ మెడికల్ టీమ్ క్లియరెన్స్ ఇచ్చినట్టు తెలుస్తోంది. దాంతో ఐపీఎల్ 2025 ప్రారంభం నుంచే నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులో ఉంటాడు. గత సీజన్‌లో నితీష్ కుమార్ రెడ్డి 13 మ్యాచ్‌లు ఆడి 303 పరుగులు చేశాడు. 3 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్‌లో నితీష్ రెడ్డి కోసం కావ్య పాప ఆరు కోట్లు ఖర్చు పెట్టి రిటైన్ చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మొదటి మ్యాచ్ మార్చ్ 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఉంది. ఈసారి కూడా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్‌లపై భారీ అంచనాలున్నాయి. అటు బౌలింగ్‌లో మొహమ్మద్ షమి, ఆడమ్ జంపా రావడంతో మరింత పటిష్టమైంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయింగ్ 11 అంచనా ట్రావిస్ హెడ్, అబిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, పాట్ కమిన్స్, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్, మొహమ్మద్ షమి, ఆడం జంపా

# పెళ్లి తర్వాత స్పీడ్ పెంచిన కీర్తిసురేష్

సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ అమ్మడి అందానికి అభినయానికి అందరూ ఫిదా అవ్వాల్సిందే. తెలుగులో మహానటి సినిమాతో ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. ఇటీవలే పెళ్లి చేసుకుంది. పెళ్ళికారణంగా సినిమాలకు చిన్న బ్రేక్ ఇచ్చిన ఈ చిన్నది. ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా మారనుంది. అంతే కాదు పెళ్లి తర్వాత వరుస ఫోటో షూట్స్ తో మతిపోగొడుతోంది. తాజాగా కొన్ని గ్లామరస్ ఫోటోలు వదిలింది ఈ చిన్నది.





## సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది : రష్మిక

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక  కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది.ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



## అవకాశాలు పెరిగిన కయాదు లోహర్

చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. చిన్న సినిమాలు ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకుంటున్నాయి. అలాంటి సినిమాల్లో డ్రాగన్ సినిమా ఒకటి. కోలీవుడ్ హీరో ప్రదీప్ రంగనాథన్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో అందాల భామ కయాదు లోహర్ పేరు మారుమ్రోగింది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా వచ్చిన డ్రాగన్ సినిమాతో కయాదు లోహర్ ఆడియన్స్ హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ చిన్నదాని పేరే వినిపిస్తుంది. సినిమాలో అమ్మడి లుక్స్, యాక్టింగ్ అంతా పర్ఫెక్ట్ గా అనిపించింది. అమ్మడి ఫీచర్స్ చూసిన ఎవరైనా సరే స్టార్ మెటీరియల్ అనేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది తెలుగులోకి అడుగుపెట్టనుందని తెలుస్తుంది. గతంలో ఓ తెలుగు సినిమాలో నటించింది. ఇప్పుడు మరో తెలుగు సినిమాలోనూ నటిస్తుందని అంటున్నారు. డ్రాగన్ సినిమా పుణ్యమా అని కయాదు లోహర్ కు క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. తెలుగులో ఇప్పటికే రెండు సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది.

## నిరాశలో నిధి అగర్వాల్

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది. ఎందుకంటే నిజానికి ఆ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయాల్సి ఉంది. కానీ గ్రాఫిక్స్ అనుకున్న సమయానికి పూర్తి కాకపోవంతో దానిని జూన్ లేదా జులైకు వాయిదా వేస్తారని సమాచారం. కానీ అదీ ఖచ్చితంగా మేకర్స్ చెప్పడం లేదు. ఏప్రిల్ 10న 'రాజా సాబ్' రాదనే నమ్మకంతో సిద్ధు జొన్నలగడ్డ 'జాక్' మూవీని, ప్రదీప్ మాదిరాజు 'అక్కడ అమ్మాయి - ఇక్కడ అబ్బాయి' సినిమాను విడుదల చేస్తున్నారు. ఇక హిందీ అనువాద చిత్రం 'జాట్' , తమిళ అనువాద చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగులోనూ వస్తున్నాయి. 2022 జనవరి 15న వచ్చిన 'హీరో' సినిమా తర్వాత ఇంతవరకూ నిధి అగర్వాల్ నటించిన మరే చిత్రమూ తెలుగులో విడుదల కాలేదు. దాంతో మూడేళ్ళుగా ఈ రెండు ప్రాజెక్ట్స్ మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. 'ది రాజా సాబ్'లో మరికొందరు కథానాయికలు ఉన్నా... 'హరిహర వీరమల్లు'లో మాత్రం నిధి అగర్వాల్ సోలో హీరోయిన్. పైగా తాజాగా విడుదలైన రిలీజ్ డేట్ పోస్టర్ లో గుర్రమెక్కి ఉన్న నిధి ఫోటోను చూస్తే... ఆమె ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలలోనూ నటించినట్టు అర్థమౌతోంది. మరి ఈ రెండు సినిమాలతో ఆమె ఆశించిన గుర్తింపు దక్కుతుందేమో చూద్దాం.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463